రాగం :  తాళం :  గానం :

రచన : రాయసం వెంకట్రామయ్య  సంగీతం : కె. రామాచారి

# 97. పొగడచెట్టు

ప || పొగడ చెట్టుపై పొద్దు పొడిచింది

చిన్నారి పాపాయి నిదుర లేచింది || పొగడచెట్టు ||

చ || 1 పొగమంచు తెరతీసి పిల్ల సూరీడు

ఆ వంక ఈ వంక తొంగి చూసేడు

చిట్టి చేమంతి కళ్లు తెరిచింది

బొండు మల్లియ మొగ్గ తొడిగింది || పొగడచెట్టు ||

చ || 2 కంతలో ఉడుత గంతులేసింది

గూటిలో చిలుక ఎగరి పోయింది

మావిపైన గండు కోయిల పాట

పుంతలో గాలి కెరటాల మూట || పొగడచెట్టు ||

LITTLE MUSICIANS ACADEMY LMA INDIA